


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

గంజాయి విషయంలో రాష్ట్రంలో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. ఇక మారాల్సింది మీనమేషాలు లెక్కిస్తున్న ప్రభుత్వ పెద్దలే. పోలీసులు రాజకీయ పక్షాలపై అక్రమ కేసులు మాని, గంజాయి నివారణపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## లగ్నం పెట్టుకు రండి... తేల్చుకుందాం

- వైసీపీ నేతలకు చంద్రబాబు సవాల్

- గన్నవరం కార్యాలయంలో విధ్వంసాన్ని పరిశీలించిన చంద్రబాబు
- అధికారంలోకి రాగానే విచారణ జరిపి మక్కెలిరగతంతాము
- బాధితులపైనే పోలీసు కేసులు
- పోలీసుల తీరు సిగ్గుచేటు
- దొంతు చిన్నా కుటుంబానికి పరామర్శ

"పోలీసులతో కలసివచ్చి దాడులు చేయటం కాదు. మీకు దమ్ముంటే లగ్నం పెట్టుకొని రండి. ఎన్నివేలమంది వస్తారో రండి. తేల్చుకోవటానికి మేమంతా సిద్ధంగా వున్నాం."అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. చంద్రబాబు నాయుడు శుక్రవారం గన్నవరంలో పర్యటించారు. వైసిపి గూండాల



దాడిలో ధ్వంసమైన తెలుగుదేశంపార్టీ కార్యాలయాన్ని, నాటి దాడిలో తగలబెట్టిన వాహనాలను పరిశీలించారు. దాడి వివరాలను పార్టీ నేతలు, కార్యకర్తలు 15లో



## హామీ ఇచ్చాడంటే... నెరవేరుస్తాడంతే

**హమీద్ బాషాకు కొత్త ఆటో కొని ఇచ్చిన లోకేష్**

నారా లోకేష్ మాట ఇచ్చాడంటే, నెరవేర్చి తీర్చుతాడు అని ప్రజల్లో ముద్ర పడిపోయింది. యువగళం పాదయాత్రలో తన నాయకత్వ పటిమని నిరూపించుకున్న లోకేష్, అవసరమైన సందర్భాల్లో దూకుడు 15లో

# టిడిపిని ఓడించే శక్తి ఎవరికీ లేదు

- పార్టీ శ్రేణులకు చంద్రబాబు భరోసా



- సర్వేలు అన్నీ ప్రభుత్వానికి వ్యతిరేకంగానే
- నిన్న రాజకీయ పోరాటం .. నేడు జంతువులతో పోరాటం
- దండి మార్చి స్ఫూర్తితో పోరాటం చేయాలి
- పనితీరు ప్రామాణికంగానే పదవులు
- జోన్ 2 ముఖ్యనాయకుల సమావేశంలో చంద్రబాబు

రానున్న ఎన్నికలలో టిడిపిని ఓడించే శక్తి ఎవరికీ లేదని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నూటికి వెయ్యి శాతం అధికారంలోకి వచ్చేది టిడిపియేనని చెప్పారు. ఇప్పటివరకూ అందరూ రాజకీయంగా పోరాడారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో వింత జంతువులతో పోరాడుతున్నాం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మళ్ళీ చరిత్రను మార్చేందుకు ఏలూరులో జరిగిన సమావేశమే నాంది కానున్నదని చంద్రబాబు వెల్లడించారు. ఏలూరులో శుక్రవారం జరిగిన జోన్ 2 పరిధిలోని టిడిపి ముఖ్యుల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. సమావేశానికి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పరిధిలోని అన్ని అసెంబ్లి నియోజకవర్గాల నుంచి ముఖ్యనాయకులు హాజరయ్యారు. సమావేశంలో తొలుత ఇటీవల మృతిచెందిన నందమూరి తారకరత్న మృతికి సంతాపం వ్యక్తం చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం చంద్రబాబు ప్రసంగిస్తూ వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అదేసమయంలో రానున్న ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మనుషులకు అయితే మనసు, సిగ్గు వుంటుదని, వైసీపీలో సైకోలకు అవేవీ వుండవని విమర్శించారు. వివేకా హత్య కేసు పరిణామాలను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతుందన్నారు. హూ కిల్డ్ బాబాయి అని అడిగితే, అబ్బాయి కిల్డ్ బాబాయి అని గూగుల్ టేకవుట్ స్పష్టం చేసినదన్నారు. టెక్నాలజీ 15లో



జగనన్న రాజ్యంలో ఒంటరిగాకూర్చొని ఇంకేం చేయమంటావే?ఏమైనా అంటే దబిడి, దిబిడే!

## యువకులందరికీ ఉద్యోగాలు

**అదే జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ అన్న లోకేష్**

**సామాజిక మార్పుకోసం ప్రయత్నం**
**పాలనలో సమూల మార్పులు**
**యువత ఆకాంక్షలు నెరవేరుస్తా**
**యువతకు నారా లోకేష్ హామీ**



"రాష్ట్రంలోని ప్రతి యువకునికి ఉద్యోగం కల్పించటం నా లక్ష్యం. ఆవిధంగా జగన్ కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాను" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా తిరుపతి అంకుర హాస్పిటల్ సమీపాన వున్న ప్రాంగణంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో హాజరైన యువతీ యువకులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఒక యువకునిగా సమాజంలో మార్పుకోసం ప్రయత్నిస్తున్నానని చెప్పారు. టిడిపి హయాంలో ఐ టి మంత్రిగా చిత్తూరు జిల్లాకు ఎన్ని పరిశ్రమలు తెచ్చానన్నారు. జగన్ 2లో

# యువత భవిత కోసమే యువగళం






**అహమ్మదాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ రాజేష్ వ్యాఖ్యాతగా ఆసక్తికరంగా సాగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో లోకేష్ వ్యక్తపరచిన మనోభావాలు**

**ప్రశ్న:** మీరు చాలా విలాసవంతమైన జీవితాన్ని ఎందుకు వదులుకుని కష్టపడుతున్నారు? యువగళం ఎందుకు ప్రారంభించారు?

**లోకేష్:** రాష్ట్రం జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో మగ్గిపోతోంది. యువత భవిష్యత్తు నాశనం అవుతోంది. యువతకు ఉపాధి అవకాశాలు లేవు. రాష్ట్రం అన్ని రంగాల్లో అట్టడుగు స్థాయికి వెళ్లిపోయింది. రాష్ట్రాన్ని మళ్లీ అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావాలనే ఈ యువగళం ప్రారంభించాను. ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన విద్యార్థులంతా వెనక్కి తిరిగి రండి. ఇది మన రాష్ట్రం. మనమంతా కలిసి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం.

**ప్రశ్న:** మీరు బాగా ఉన్నత కుటుంబం నుండి వచ్చారు. బడుగు,బలహీనవర్గాల గురించి అవగాహన లేదని కొంత మంది విమర్శిస్తున్నారు. దానికి మీరేం చెబుతారు?

**లోకేష్:** మా తాత ఏపీ కి పూర్వపు సీఎం. మా నాన్న ఏపీకి సుదీర్ఘకాలం సీఎం. సమాజంలో మార్పును ఏమైతే మనం ఆశిస్తున్నామో దాన్ని ఒక యువకుడిగా తీసుకురావాలని నేను సంకల్పించాను. నన్ను వైసీపీ వాళ్లు విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. అయినా నేను పట్టించుకోలేదు. నా లక్ష్యం రాష్ట్రాభివృద్ధి మాత్రమే. మా కుటుంబం భోజన సమయంలో కూడా రాష్ట్ర సమస్యలపై చర్చిస్తాం. నేడు పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యల్ని దగ్గరుండి తెలుసుకునే అవకాశాన్ని తీసుకున్నాను. అన్ని సమస్యల్ని తెలుసుకుంటున్నాను. పరదాల చాటున దాక్కున్న సీఎం కంటే ఎక్కువ అవగాహన నాకు ఉంది.

**ప్రశ్న:** యువతకు మీరు ఏం చేశారని మీ వైపుకు వస్తారు?

**లోకేష్:** చిత్తూరు జిల్లా యువతకు ఐటీ,ఎలక్ట్రానిక్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జోహో, సెలకాన్, ఫాక్స్కాన్, టీసీఎల్ తెచ్చాం. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కూడా అందించాం. నేను జగన్ రెడ్డి నేను తెచ్చిన కంపెనీల వద్ద సెల్ఫీ తీసుకుని ఛాలెంజ్ విసిరాను. దాన్ని స్వీకరించే పరిస్థితి లేకుండా పోయింది. యువతను పార్టీలో పెద్దఎత్తున ప్రోత్సహించింది టీడీపీ. అందుకే నాకు 100శాతం యువతతో కలిసి నడవడానికి, వాళ్లు నాతో రావడానికి అవకాశం ఉంది.

**ప్రశ్న:** 350కిలోమీటర్లు(9శాతం) పాదయాత్ర పూర్తయ్యింది. ఇప్పటి వరకు ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నారు. అడ్డంకులు ఏవిధంగా ఎదుర్కొంటూ మిగతా యాత్రను పూర్తిచేస్తారు?

**లోకేష్:** తగ్గేదే లే....ఎన్ని ఇబ్బందులు పెడతారో పెట్టుకోమనండి. సహకరిస్తే ఇది పాదయాత్ర...లేకుంటే దండయాత్రే...అడ్డొస్తే తొక్కుకుంటూ పోతాం. ఇది యువత కోసం చేస్తున్న పాదయాత్ర. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా యువత కోసం లోకేష్ అనే వ్యక్తి ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదు. అడ్డంకులను అధిగమిస్తాం..యువత కోసం పాదయాత్రను విజయవంతంగా పూర్తిచేస్తాం.

**ప్రశ్న:** ఇప్పటి వరకు పూర్తయిన 350కిలోమీటర్ల పాదయాత్రలో మీకు ఆనందం కలిగించిన అంశాలేంటి?

**లోకేష్:** రాష్ట్ర ప్రజలు నిజమైన అభివృద్ధిని కాదనుకుని మోసం చేసే ప్రభుత్వాన్ని ఎందుకు అధికారంలోకి తెచ్చుకున్నారోనని బాధపడుతూ ఉండేవాడిని. కానీ మన ప్రభుత్వంలో మనం తెచ్చిన కంపెనీలను చూస్తున్నప్పుడు, అందులో ఉద్యోగులు నాతో తమ సంతోషాన్ని పంచుకున్నప్పుడు నా మనసు ఆనందంతో నిండిపోయింది. నా బాధ మొత్తాన్ని మరిచిపోయాను. నా ఉత్సాహం ఆ కంపెనీలను చూశాక రెట్టింపయ్యింది.

**ప్రశ్న:** మీ పాదయాత్రలో మీ దృష్టికి వచ్చిన సమస్యల్ని ఎలా పరిష్కరిస్తారు? మీ విజన్ ఏంటి?

**లోకేష్:** నా ఉద్దేశం, టీడీపీ ఉద్దేశం ఒక్కటే. ఇంకా ఎన్నాళ్లు మనం ఇబ్బందులు పడాలి? పక్క రాష్ట్రాలకు పొట్టకూటికోసం ఎందుకు వలస వెళ్లాలి? మన రాష్ట్రంలో మనం బ్రతకలేమా? ఇతర రాష్ట్రాల వాళ్లు మన రాష్ట్రానికి వలసలు వచ్చేలా చేయాలి. అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలన్నదే మా లక్ష్యం. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ రావాలనేదే మా ఉద్దేశం. అన్ని రంగాల్లో ఏపీని అగ్రస్థానంలోకి తీసుకురావడమే నా అంతిమ లక్ష్యం. హైదరాబాద్ మాత్రమే కాదు...ప్రతి జిల్లాలో హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళతాం. అదే పార్టీ అజెండా..ఈ లోకేష్ అజెండా.



**యువత అడిగిన ప్రశ్నలపై యువనేత సమాధానాలివి**

**రాము, శ్రీశైలం:** జగన్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఏం ఇస్తారు అన్నా?

**లోకేష్:** ఏపీలోని యువత మొత్తానికి ఉద్యోగాలిచ్చి, దాన్ని రిటర్న్ గిఫ్ట్ ఇస్తాను. 2019లో యువతకు జగన్ హామీలిచ్చి తప్పిన వాటిని మేం నెరవేరుస్తాం. మాట తప్పి, మడమ తిప్పిన వారికి బుద్ధి వచ్చేలా చేస్తాం.

**శశికుమార్:** ఈ ప్రభుత్వం ఎందుకు మాకు సకాలంలో డబ్బులు ఇవ్వడం లేదు? ఒక్క పరిశ్రమ కూడా ఎందుకు తీసుకురాలేదు? చంద్రబాబు ఉండగా చాలా పరిశ్రమలు, ఉద్యోగాలు వచ్చాయి. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఎలా సహాయపడతారు?

**లోకేష్:** ఏపీలో రెండు బ్రాండ్లు ఉన్నాయి. బాబు మరియు జగన్ బాబు అంటే అభివృద్ధికి బ్రాండ్..ఇక్కడ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు.
జగన్ రెడ్డి దారి మొత్తం జైలు వైపే. ఈ బ్రాండ్ పరిశ్రమలను పక్కరాష్ట్రాలకు తరిమేయడం. రాష్ట్రాన్ని దోచుకోవడం. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేయడం. అధికారంలోకి వచ్చాక పీపీఏ లను రద్దు చేశాడు. అమర్ రాజా కంపెనీని తరిమేశాడు. యువత ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. మీకు మన భవిష్యత్తును ఆయన బాధ్యతగా భావించే బాబు బ్రాండ్ కావాలా? జైలు బ్రాండ్ కావాలా? నిర్ణయించుకోవాలి.

**ప్రశ్న:** బాలయ్య అంటే మీకు ఎంత అభిమానం?

**లోకేష్:** నేను వాల్తేరు వీరయ్య సినిమా చూశాను. నేను మెగాస్టార్ అభిమానిని. ఎంతైనా బాలయ్య నా ముద్దుల మామయ్యను అభిమానిస్తాం. ఆయన అన్ స్టాపబుల్. ఆయన రిలీజ్ సినిమాకు మొదటి షోకు మొదటగా ఉండేది ఈ లోకేష్.

**ప్రశ్న:** టీడీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమ కార్యక్రమాలుంటాయా?

**లోకేష్:** టీడీపీ ప్రభుత్వం రాకముందు ఉన్న ప్రభుత్వం అమలు చేసిన పథకాలను మేం కొనసాగించాం. ఈ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రతి వ్యక్తిమీద, చివరకు పుట్టబోయే బిడ్డపై కూడా రూ.2.5లక్షల అప్పును జగన్ రెడ్డి చేశాడు. ఏపీకి సంక్షేమం అవసరం. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అవసరం. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండి. ఇది కొనసాగితేనే యువత భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుంది. ఏకపక్షంగా ఉంటే ఇబ్బందులు తప్పవు.

**ప్రశ్న:** మీరు అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా తీసుకొస్తారా?

**లోకేష్:** విభజన మనం కోరుకున్నది కాదు. పార్లమెంటులో ఆనాడు మన ఎంపీలు పోరాడారు. ఆ పోరాటం వల్లే హెూదా హామీ వచ్చింది. కానీ దీన్ని కేంద్రం నిలబెట్టుకోలేదు. దక్షిణభారతదేశంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఏపీనే. 2019కు ముందు హెూదా కోసం పోరాడినా..ఫలించలేదు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా ప్రత్యేకహెూదా అంశం గురించి మాట్లాడడం లేదు. కోట్లు ఖర్చు పెట్టి ఢిల్లీకి వెళుతున్నాడు. ఎందుకు వెళ్లాడో ఎవరికీ చెప్పలేదు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి తమ కేసులు, బాబాయ్‌ని చంపిన కేసులు మాఫీ చేయాలని ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడం తప్ప వేరే ఏమీ జరగడం లేదని మాకు తెలిసింది. షెడ్యూల్ 9, 10లో పేర్కొన్న అంశాలపై జగన్ పోరాడడం లేదు. టీడీపీకి ఉన్న నలుగురు ఎంపీలు మాత్రమే ఏపీ హక్కుల కోసం పోరాడుతున్నారు. 31మంది ఎంపీలున్న వైసీపీలో ఒక్క ఎంపీ కూడా ఏపీకి కేంద్రం ఇచ్చిన హామీలపై నోరెత్తడం లేదు. ఈ విషయాన్ని యువత ఆలోచించాలి. IIలో





# యువత భవిత కోసమే యువగళం





**ప్రశ్న:** ఏపీకి ఐపీఎల్ టీమ్ రావాల్సిన అవసరం ఉందా?
**లోకేష్:** నేను ఎప్పుడూ కర్రలు పెట్టలేదు. బ్యాట్స్ పట్టినప్పుడు తనను నా చేతుల్లోకి తీసుకున్నప్పుడు ఆనందాలున్నాయి ఉన్నాయి. ఏపీకి ఐపీఎల్ టీమ్ కావాలి. మన రాష్ట్రంలోని క్రీడాకారులు నేషనల్ స్థాయికి వెళ్లి సరైన ప్రోత్సాహం లేక ఆగిపోతున్నారు. తిరుపతికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎందుకు రాకూడదని పుల్లెల గోపీచంద్ తో నేను చర్చించా. క్రీడల్లో ఏపీ నంబర్ వన్ కావాలనే ఉద్దేశంతో గతంలో మేము పనిచేశాం. వచ్చే కాలంలోనూ పనిచేస్తాం.

**గోవింద్, ఎంబీఏ విద్యార్థి, ఆలోకు:** మీరు పాదయాత్ర ప్రారంభించిన నాటి నుండి పోలీసులు అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నారు. మీ స్పందన ఏంటి?
**లోకేష్:** మీ సమస్యలపై నేను గళం విప్పుతున్నానని పోలీసులు నా గొంతు నొక్కుతున్నారు. మైక్ లాక్కుంటున్నారు. చివరకు నేను నిలబడే స్టూల్ కూడా లాక్కుంటున్నారు. పోలీసులు కూడా ప్రభుత్వం చేతిలో బాధితులుగా మారారు. నాపై ఇప్పటికి 20కేసులు పెట్టారు. కానీ మీ కోసం తగ్గేదే..లే... డీజీపీకి చెప్పాను...భయం నా బయోడేటాలో లేదని. ఎన్ని కేసులు పెడితే పెట్టుకోండని పోలీసులకు చెప్పాను. మీ హక్కుల కోసం, మీ భవిష్యత్తుకోసం జైలుకెళ్లడానికైనా నేను సిద్ధం.

**రాజశేఖర్:** వైసీపీ పాలనలో 14లక్షల మంది యువతకు ఉద్యోగాలు పోయాయి. మరో 25లక్షల మంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. వారికి మీరు ఏ విధంగా సాయం చేస్తారు?
**లోకేష్:** రాష్ట్రంలోని యువత నిరుద్యోగంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఓ చిన్న హోటల్ నడుపుకునే తల్లి తన ఇద్దరు కొడుకులు కష్టపడి ఎంబీఏ చదివించింది. మనం అధికారంలోకి వచ్చాక తన పిల్లలకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరింది. ఆటో డ్రైవర్లు కూడా తమ పిల్లలకు ఉద్యోగాలివ్వాలని కోరుతున్నారు. నా యువగళంలో నా దృష్టికి వచ్చే సమస్యల్లో ప్రధానంగా నిరుద్యోగ సమస్యలే వస్తున్నాయి. ప్రైవేటు రంగంలో పెట్టుబడుల ప్రోత్సహిస్తాం. వాళ్లకు సహకరిస్తాం. ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రతి సంవత్సరం ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఉద్యోగాలు, స్వయం ఉపాధి కోరే యువతకు పెట్టుబడుల సబ్సిడీలు ఇచ్చి, ఇండస్ట్రీలకు టై అప్ చేసి వారికి సహకరిస్తాం.



వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం. ఏపీలో నిరుద్యోగ సమస్యలకు శాశ్వతంగా ఫుల్ స్టాప్ పెడతాం.

**ప్రశ్న:** మీరు గతంలో మంగళగిరిలో ఓడిపోయారు. నేడు రాష్ట్రమంతా తిరుగుతున్నారు. మీ ప్రణాళిక ఏంటి?
**లోకేష్:** మంగళగిరిలో టీడీపీ ఇప్పటికి రెండు సార్లే గెలిచింది. అటువంటి నియోజకవర్గాన్ని టీడీపీ కి కంచుకోటగా మార్చాలనేది నా దృఢ సంకల్పం. మొదటి ప్రయత్నంలో విఫలమయ్యాను. మంగళగిరిలో 2024లో టీడీపీ విజయపతాకాన్ని ఎగురవేస్తుంది. మీరు రాసిపెట్టుకోండి.

**ప్రశ్న:** ప్రతిరోజూ పాదయాత్ర పూర్తయ్యాక మీరు ఏం చేస్తారు?
**లోకేష్:** పాదయాత్ర అయ్యాక ఎన్ని కిలోమీటర్లు నడిచినా చల్లటి నీళ్లలో కాళ్లు పెట్టుకోవాలని నాన్న గారు సూచించారు. నా పాదయాత్ర పూర్తయ్యాక చల్లటి నీళ్లలో కాళ్లు పెట్టుకుని ఆరోజు జరిగిన విషయాలపై సీనియర్ నాయకులతో చర్చిస్తా. మా టీమ్, స్థానిక నాయకులతో సరదాగా మాట్లాడుతూ ఉంటాం. అది పూర్తయ్యాక ఫ్రెండ్స్ అనే టీవీ షో ఉంది. నా కాలేజ్ సమయంలో అది పాపులర్ షో. స్నేహితుల మధ్య సరదాగా జరిగే ఓ సంభాషణ. ఓ ఎపిసోడ్ చూసి పడుకుంటాను.

**ప్రశ్న:** మహిళల సాధికారత కోసం మీరు అధికారంలోకి వచ్చాక ఏం చేస్తారు?
**లోకేష్:** ఏపీలో మహిళలపై దాడులు పెరిగాయి. దానికి కారణం అధికారంలో ఉన్న నాయకుల ప్రవర్తన. ఓ మహిళా మంత్రి నాకు చీరలు, గాజులు పెడతానని చెప్పింది. మహిళల్ని ఆమె అవమానించింది. నాకు చాలా బాధ వేసింది. ఆ చీర, గాజులు నాకు పంపు పాటిని నా అక్క చెల్లెమ్మలకు ఇచ్చి వాళ్ల ఆశీర్వాదం తీసుకుంటానని చెప్పా. మహిళల్ని గౌరవించడం ఇంటి నుండే అలవాటు కావాలి. మహిళల్ని గౌరవించడం మనకు ఎల్.కే.జీ నుండి నేర్పించాలి. మహిళా సాధికారత మన ఇంటి నుండే ప్రారంభం కావాలి. మా ఇంట్లో నా తల్లి, భార్య సంపాదిస్తే నేను నా తండ్రి ఖర్చుపెడుతున్నాం. మహిళలకు ఉపాధి, సాధికారత దిశగా నడిపించే బాధ్యతను మనం అవలంభించాలి. గతంలో మనం మహిళల్ని సాధికారత దిశగా నడిపించాం. అధికారంలోకి వచ్చాక మళ్లీ కొనసాగిస్తాం. టీడీపీ పాలనలో మహిళలకు ఓ వేదిక ఇస్తాం. ఇండస్ట్రియల్ క్లస్టర్, కారిడార్ లో మహిళలకు పరిశ్రమలు పెట్టేలా అవకాశాలు గతంలో ఇచ్చాం. భవిష్యత్తులోనూ ఇస్తాం.











చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ మూకల దాడికి గురైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా కుటుంబ సభ్యులను పరామర్శించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. అనంతరం గన్నవరంలో దాడిలో ధ్వంసం అయిన వాహనాలను, పార్టీ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు.







# తెలంగాణలో వీధి కుక్కలకు ఏపీలో వైసీపీ నేతలకు తేడా లేదు

## ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు



అధికార మదంతో రెచ్చిపోతున్న కొడాలి నానిని వదలం. బంకర్లో దాక్కున్నా బయటకు లాక్కొచ్చి కొడతామంటూ టీడీపీ శాసనమండలి సభ్యులు మంతెన సత్యనారాయణ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో వీధి కుక్కలకు ఏపీలో వైసీపీ నేతలకు తేడా లేదు. తెలంగాణలో వీధి కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నట్లు ఏపీలో వైసీపీ గూండాలు ప్రతిపక్ష నేతలపై దాడులు చేస్తున్నారు. గన్నవరంలో టీడీపీ నేతలపై దాడులు చేసి తిరిగి వారిపైనే కేసులు పెడతారా? పోలీసుల్ని అడ్డం పెట్టుకుని దాడులు చేస్తున్నారు. ప్రజలు తిరగబడితే వైసీపీ నేతల పరిస్థితి ఏంటి? గుడివాడలో కొడాలి నాని చేసిన అరాచకాలకు వైసీపీలో మహిళలే అతన్ని తరిమికొడతారు. కొడాలి నానికి మంత్రి పదవి పోయినందున్న ఫ్రస్టేషన్ ఇంకా పోలేదు. అందుకే చంద్రబాబు నాయుడు, లోకేశ్ లపై పిచ్చి వాగుడు వాగుతున్నారు. నాని పిచ్చి పీక్స్ కి చేరింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజే అతని పిచ్చికి ట్రీట్ మెంట్ ప్రారంభిస్తాం. కొడాలి నానిని గుడివాడ ప్రజలు ఎప్పుడో మర్చిపోయారు. టీడీపీ భారీ మెజార్టీతో గెలిచే సీట్లలో గుడివాడే మొదటిది. అధికార మదంతో రెచ్చిపోతున్న కొడాలి నానిని వదిలే ప్రసక్తే లేదు. వైసీపీ ఓటమి తర్వాత బంకర్లో దాక్కున్నా సరే బయటకు లాక్కొచ్చి కొడతామని అన్నారు.

# అధికారులా ? వైసిపి తొత్తులా ?

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అనేక దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతోంది. టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యే విధంగా ప్రయత్నాలు చేసింది. ఈ వ్యవహారంలో ఎన్నికల అధికారులు అనుసరించిన వైఖరిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అనంతపురం జిల్లా మా అభ్యర్థి శ్రీ రంగయ్య నామినేషన్ ఏ కారణం లేకుండా తిరస్కరించారు. ఓటర్ లిస్టులో సీరియల్ నెంబర్లు తేడాలు ఉంటే నామినేషన్ స్వీకరించేటప్పుడే రిటర్నింగ్ ఆఫీసర్ సరిచేయాలని ఆ కారణం మీద నామి నేషన్ తిరస్కరించకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పెద్దల ఒత్తిడిలో రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్ తిరస్కరించారు. స్క్రీనింగ్ ఆర్డర్ ఇవ్వాలని చట్టం చెప్పినప్పటికీ ఆయన పాటించలేదు. కడప లోకల్ అథారిటీ నామినేషన్ రమణయ్య నామినేషన్ కూడా కోరుతున్నారు. ప్రపోజర్స్ గా సంతకం పెట్టిన ముగ్గురిని భయభ్రాంతులకు గురి చేసి పోలీసులు, అధికార పార్టీ వారు కలిసి ఆ సంతకాలు ఫోర్జరీవి అని వారి చేత చెప్పించారు. ఫోరెన్సిక్ లాబోరేటరీకి పంపించి ఆ సంతకాల నిగ్గు తేల్చాలని సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తూర్పు గోదావరి జిల్లా అదే విధంగా ప్రపోజర్స్ ను భయభ్రాంతులకు గురి చేసి వారి ద్వారా స్టేట్ మెంట్లు తీసుకుని నామినేషన్ ను తిరస్కరించారు.

చిత్తూరు జిల్లాలో ఎలక్టోరల్ రోల్స్ ను పట్టిష్టం చేయాల్సిన ఎమ్మెల్సీ అందుబాటులో లేకుండా చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కూడా అందుబాటులో లేరు. ఈ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ నిర్వీర్యమైపోయింది. నెల్లూరు లోకల్ అథారిటీ నామినేషన్ శ్రీ చేజర్ల నాగేంద్ర ప్రసాద్ గారి నామినేషన్ కూడా కోరుతున్నారు. అక్కడ కూడా ప్రపోజర్స్ పై ఒత్తిడి తెచ్చి మా సంతకాలు కావని చెప్పించి భయభ్రాంతులకు గురి చేసి పోలీసులు, అధికార పార్టీ వారు కలిసి ఆ సంతకాలు ఫోర్జరీవి అని వారి చేత చెప్పించారు.

పాలకపక్షం వారు ప్రజాస్వామ్య పద్ధతులను హేళన చేస్తున్నారు. రాజ్యాంగ సూత్రాలు, ఎన్నికల కమిషన్ నియమావళి ఏది రాష్ట్రంలో అమలు కావడం లేదు. ప్రజాస్వామ్యం పూర్తిగా లేకుండా పోయింది. దీని మీద చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ను కోరుతున్నాము. ఈ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాము.













చైతన్యరథం
https://www.telugudesam.org/



నన్ను గెలిపిస్తే విశాఖ ఉమ్మడి నియోజకవర్గాలకు చిత్తశుద్ధితో కృషి చేస్తా. విశాఖ ఉమ్మడి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తా.

- వేపాడ చిరంజీవి, టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

# చిరంజీవిని గెలిపించి మన సత్తా చాటాలి : పల్లా శ్రీనివాసరావు



ఉపాధ్యాయ వర్గాలన్నీ సమిష్టిగా టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవిరావుని గెలిపించుకుని, మన సత్తా చాటాలని టీడీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక టి.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ వర్గాలతో జరిగిన సమావేశంలో టీడీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , కళాశాల చైర్మన్ బలరామ కృష్ణ , మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయ వర్గాల ప్రాధాన్యతను విస్మరించి వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని అన్నారు. సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి నెట్టివేయడం, పాఠశాలల విలీనం, కొన్ని కీలకమైన విధులకు టీచర్లను దూరంగా పెట్టడం వంటి ప్రభుత్వ చర్యలతో ఉపాధ్యాయ వర్గాలను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నాయని అన్నారు. ఇటువంటి కీలక తరుణంలో వచ్చిన పట్టభద్రుల ఎన్నికల్లో ఉపాధ్యాయ వర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న చిరంజీవిరావుని గెలిపించుకుని మన సత్తా చాటుకోవాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. పట్టభద్రులంతా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గాజువాక కోర్టులో పలువురు న్యాయవాదులను కలుసుకుని పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అండగా నిలిచి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మార్చి 13న జరగనున్న ఎన్నికల్లో న్యాయవాదులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చిరంజీవిరావుకి మద్దతుగా నిలిచి గెలిపిస్తామని నినదించారు.



రాష్ట్ర సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా, ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ పాల్పడుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేస్తున్న అశోక్‌బాబు వైవిబి రాజేంద్రప్రసాద్,బచ్చుఅర్జునుడు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫొటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# పట్టభద్రుల ఓటర్లతో విస్తృత సమావేశం



విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్లతో విస్తృత సమావేశం జరిగింది. పల్లా శ్రీనివాస్‌తో పాటు గీతం సంస్థల చైర్మన్ భరత్ పాల్గొన్న ఈ సమావేశంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి చిరంజీవి రావు మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధానంపై పట్టభద్రులందరికీ విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.



తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, విశాఖపట్నం నార్త్ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గూర్చి మాజీ మంత్రి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



గన్నవరంలో వైసీపీ మూకల దాడి గురైన దొంతు చిన్నా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి అనురాధ.

# తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ రాజాం పట్టణం తెలగవీధికి చెందిన వైసీపీ పార్టీకి చెందిన నాయకుడు వంది సూర్యప్రకాష్, బాలిశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో 250 మంది కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ అధికార వైసీపీ పార్టీ నాలుగేళ్ళ గడిచినా కనీసం రాజాం పట్టణం కనీస అభివృద్ధి నోచుకోకుండా చేసిన వైసీపీ విధానాలపై విసుగుచెంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నామని యువకులు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల, ఇసుక, అక్రమ రవాణా, జె బ్రాండ్ కల్తీ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో పూర్తిగా మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ పరిపాలన పై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు దాడులు, ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై దాడులు,తెదేపా నేతల అక్రమ అరెస్టులు ఇదేనా రాష్ట్రాభివృద్ధి అని కోండ్రు ప్రశ్నించారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సుమారుగా 10 లక్షల కోట్లకు పైగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేడు మాటతప్పి మడం తిప్పారన్నారు. టీడీపీలో రోజు రోజుకూ మహిళలు, యువతీ యువకులు చేరికలు శుభ పరిణామం అని రాబోయే రోజుల్లో టీడీపీ పూర్వవైభవం సంతరించు కుంటుందని,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యం అని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని కోండ్రు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఎం.జె బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు


2004



బొమ్మిరెడ్డి నాగిరెడ్డి మరణం. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా పనిచేశారు. దేశ అత్యున్నత పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత.




శనివారం, 25 ఫిబ్రవరి 2023




## పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

రేషన్ బియ్యం పొరుగు రాష్ట్రాలకు పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతోంది. ఇందులో వైసిపి నేతల హస్తం, డీలర్ల కీలకపాత్ర ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న పేదల ఆకలి తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నాయి. పేదల ఆకలి తీర్చాలన్న ఈ పథకం అమలు లక్ష్యం మాత్రం నెరవేరట్లేదు. సంక్షేమ లక్ష్యానికి అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ప్రజలకు చేరవలసిన రేషన్ బియ్యం ని పక్కదారి పట్టిస్తూ అక్రమార్కులు పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియా పని చేస్తున్నట్లు, వీరికి అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యమే. అధికార నేతలకు భయపడి అధికారులు కూడా విషయాన్ని పట్టించుకోవడం మానేశారు. అక్రమార్కులు సిండికేట్ గా ఏర్పడి రాత్రి వేళ లారీలు, మినీ వ్యాన్లు, ఆటో ట్రాలీలలో పొరుగు రాష్ట్రాలకు, జిల్లాలకు రహస్యంగా బియ్యాన్ని తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. బాహాటంగా ఇది అంతా సాగుతున్నప్పటికీ తెలిసి కూడా ప్రభుత్వం ఘర్షణంగా వ్యవహరిస్తోంది. పేదలకు ఆకలిని మిగులుస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో అధికారులు, పోలీసులకు ప్రత్యేక అధికారాలు ఉన్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడడం కూడా మానేశారు. ఒకవేళ అక్రమంగా తరలిపోతున్న బియ్యాన్ని పట్టుకున్న అధికార పార్టీ పెద్దల నుంచి బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు, పోలీసులు భయపడి పోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే పంపిణీ సమయంలోనే అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవానికి రేషన్ బియ్యం కిలో ధర రూపాయి. కానీ డీలర్లు పేదలకు ప్రలోభ పెట్టి పది రూపాయలకు కొనేస్తున్నారు. ఇలా కొన్న బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటేస్తుంది. కొన్నిసార్లు అయితే స్థానిక మార్కెట్ లోనే బియ్యాన్ని అధిక ధరకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ప్రతి నెల రెండుసార్లు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఒకసారి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల మాత్రం రెండుసార్లు ఇస్తున్నారు. రేషన్ బియ్యం గ్రామీణ ప్రాంతాల పేదలకు చేరడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కేంద్రం సరఫరా చేసిన బియ్యం రాష్ట్ర ప్రభుత్వం తానే ఇస్తున్నట్టుగా ప్రచారం చేసుకుంటుంది. చాలామందికి తెలియని రహస్యం ఇదే. బియ్యం తరలింపులో అక్రమార్కులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. బియ్యం లారీలకు అర కిలోమీటర్ ముందు సిండికేట్ సభ్యులు కార్లలో ప్రయాణిస్తుంటారు. పొరపాటున తనిఖీల్లో పట్టుబడిన తమ పేర్లు చెప్పకూడదని లారీ యజమానులు, డ్రైవర్లతో ముందస్తు ఒప్పందం కుదుర్చుకుంటారు. అందుకు అవసరమైన డబ్బును బియ్యం మాఫియా లారీ యజమానులకు, డ్రైవర్లకు ఇస్తున్నట్లు సమాచారం.

## రెరా ఆదేశాలతో అమరావతి రైతుల్లో కొంగొత్త ఆశలు




జీవి రెడ్డి, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యంపై న్యాయపోరాటం జరిపి హ్యాపీనెస్ట్ కొనుగోలుదారులు విజయం సాధించారు. ఈ విజయం అమరావతి పరిరక్షణ కోసం పోరాడుతున్న రైతాంగానికి మనోధైర్యాన్ని ఇచ్చింది. హ్యాపీనెస్ట్ కొనుగోలుదారులు ధైర్యంగా న్యాయపోరాటం జరిపి ప్రాజెక్ట్ జాప్యానికి గాను తగిన నష్టపరిహారం సాధించుకున్నారు. అమరావతి రైతాంగం సైతం అదే తరహాలో న్యాయపోరాటం జరిపిన పక్షంలో వారికి ప్రభుత్వం అభివృద్ధి పరచి ఇవ్వాల్సిన ప్లాట్ ల లో జాప్యానికి తగిన పరిహారం పొందే అవకాశం ఉన్నదని ప్రముఖ హైకోర్టు న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్ బాబు అభిప్రాయం. హ్యాపీనెస్ట్ కొనుగోలుదారుల తరఫున వాదించిన ఇంద్రనీల్ పరిహారం ఇప్పించటం లో విజయం సాధించారు. పరిధిలోని నేలపాడు వద్ద 14.46 ఎకరాల విస్తీర్ణంలో హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ కు అప్పటి టిడిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అమరావతి విశ్వనగరం గా రూపు దిద్దుకోగలదన్న ఆశాభావంతో ఆ ప్రాజెక్టుకు విశేష స్పందన లభించింది. ప్రాజెక్ట్ బుకింగ్ ప్రారంభించిన గంటలోపే క్రేజ్ అయిందంటే దానికి స్పందన ఏ స్థాయిలో వచ్చిందో ఊహించుకోవచ్చు. ఒక్కొక్కరూ దాదాపు పదిలక్షల వంతున తొలివిడత డిపాజిట్ చెల్లించారు. అయితే ప్రాజెక్ట్ ప్రారంభించిన కొద్దిరోజులకే ప్రభుత్వం మారిపోవటం తో పరిస్థితులు తల్లక్రిందులయ్యాయి. అమరావతితో పాటే ఈ ప్రాజెక్ట్ నూ నిర్వీర్యం చేశారు. ప్రాజెక్ట్ దక్కించుకున్న సంస్థ కాంట్రాక్ట్ ను రద్దు చేసి లమ్స్ టెండరింగ్ పేరుతో టెండర్లు పిలిచారు. మూడుసార్లు టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్ లు ముందుకు రాకపోవటంతో పనులు అంగుళం అయినా ముందుకు కదల్లేదు. కొనుగోలుదారులు సీఆర్డీయే చుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. దీంతో 12 మంది కొనుగోలుదారులు ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ నియంత్రణా చట్టం (ఏపీ రెరా) ను ఆశ్రయించారు. కొనుగోలుదారుల పక్షాన కారుమంచి ఇంద్రనీల్ బాబు పిటీషన్ దాఖలు చేశారు. ఏపిరెరా, సీఆర్డీయే ను హెచ్చరించినప్పటికీ, ఏవో సాకులు చెబుతూ వచ్చింది. చివరకు తనను ఆశ్రయించిన 12మంది హ్యాపీనెస్ట్ కొనుగోలుదారు లకు, 2022వ సంవత్సరం జూన్ 1 వ తేదీ నుంచి, ప్రాజెక్ట్ పూర్తయి వారికి అప్పగించే వరకు 16.2 శాతం వడ్డీ చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. ఎట్టకేలకు హ్యాపీనెస్ట్ కొనుగోలుదారులకు న్యాయం జరిగింది. అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్ లను సైతం నిర్దేశిత సమయంలోగా సీఆర్డీయే అప్పగించ లేదని ఆరోపిస్తూ పలువురు రైతులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ జాప్యానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆ రైతులు దాఖలు చేసిన పిటీషన్ ప్రస్తుతం హై కోర్టు విచారణలో ఉన్నది. తమకు అభివృద్ధి పరచిన ప్లాట్ లు అప్పగించే వరకు విస్తీర్ణం ప్రాతిపదికగా నష్టపరిహారం ఇప్పించాలని పలువురు రైతులు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ట్రిబ్యునల్ తీర్పు వారిలో కొత్త ఆశలు రేకెత్తించింది. అంతేగాక ప్రభుత్వం తమతో కుదుర్చుకున్న ఒప్పందం నిర్దేశిత గడువులోగా అమలు జరుగనందున, పరిహారం కోరేందుకు మరికొంతమంది ముందుకు వచ్చేందుకు ట్రిబ్యునల్ తాజా తీర్పు మార్గదర్శనం అయింది.

## ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ గూండాలు దాడులు చేసి మా పార్టీ ఆఫీసులను ధ్వంసం చేస్తే వారిని వదిలేసి ప్రజాస్వామ్యం కాపాడటం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తారా ఇంకా ఎన్నేళ్లు ఈ దాడుల బతుకులు. -కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి

## బాధితులే నిందితులా : పిల్లి మాణిక్యరావు



దేశంలో ఎక్కడైనా బాధితులు, ముద్దాయిలు ఎవరని నిర్ణయించి, జరిగిన ఘటనన్నీ దర్యాప్తు చేసుకొని చట్ట ప్రకారం వ్యవహరిస్తారు. కానీ రాష్ట్రంలో మాత్రం పోలీసులు బాధితుల్నే నిందితులుగా మార్చి తప్పుడుకేసులు పెడుతున్నారని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. [illegible]

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ నేతల అరాచకాలు: అచ్చెన్నాయుడు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీ అక్రమాలకు పాల్పడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. [illegible]

## ఏయూ వీసి ప్రసాద్ రెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి: అయ్యన్నపాత్రుడు




ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాద్‌రెడ్డిపై టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు విశాఖపట్నంలో మండిపడ్డారు. వీసిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. [illegible]

## వైసీపీకి వత్తాసు పలుకుతున్న పోలీసులు: నల్లగట్ల



ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు అధికారపార్టీకి వత్తాసు పలుకుతూ ప్రతిపక్ష నేతలను అడ్డగోలుగా అరెస్టు చేయడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అన్నారు. [illegible]

## టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి:కొవ్వాలి



నర్సాపురం నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎన్నారై మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు అన్నారు. [illegible]

వ్యవసాయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఉల్లిగడ్డ పీకడానికి ముందు నీరు కట్టడం ఆపేయాలి. ఆకులను గడ్డకు 2.5 సెంటీమీటర్ల దాకా ఉంచి కోయాలి. గడ్డలు పీకిన తర్వాత పొలంలో ఉంచి ఆరబెట్టాలి. 50 శాతం ఆకులు రాలిన తర్వాత గడ్డలు తవ్వితే నిల్వలో నష్టాన్ని అరికట్టవచ్చు.



# ఉల్లిసాగు సమయమిదే..



ఉల్లికి మార్కెట్‌లో ఎప్పుడూ గిరాకీ ఉంటుంది. వేసవి పంటగా సాగు చేసేందుకు ఇదే అనువైన సమయమని, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉల్లిలోని రకాలు, సాగు విధానం, అధిక దిగుబడుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకుందాం. బళ్లారి రెడ్ : పాయలు పెద్దగా ఉంటాయి. ఘాటు తక్కువగా ఉంటుంది.. రాంపూర్ రెడ్ : బళ్లారి రెడ్‌లా ఉండే ఈ రకం ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధి చెందింది. పాయలు పెద్దగా ఉండి ఘాటు ఎక్కువగా ఉంటుంది. నాసిక్ రెడ్ : పాయలు మధ్యస్థంగా ఉండి ఎరుపు రంగులో ఉంటాయి. ఘాటుగా ఉంటాయి. అగ్రిఫౌండ్ డార్క్ రెడ్ : పాయలు ముదురు ఎరుపు రంగులో గుండ్రంగా ఉంటాయి. ఈ రకం ఉల్లిగడ్డను ఎక్కువ రోజులు నిల్వ చేయవచ్చు. అర్కనికేతన్ : పాయలు ఎరుపు రంగుతో 100-180 గ్రాముల బరువు ఉంటాయి. నిల్వ సామర్థ్యం, ఘాటు ఎక్కువ. దిగుబడి ఎకరానికి 132 క్వింటాళ్లు వస్తుంది. అర్క కళ్యాణ్ : పాయల బరువు 100-190 గ్రాములు. దిగుబడి ఎకరానికి 136 క్వింటాళ్ల వరకు వస్తుంది. ఆకుమచ్చ తెగులును కొద్దిగా తట్టుకుంటుంది. అర్క ప్రగతి : 120 రోజుల్లో కోతకు వచ్చే గుండ్రని ఎరుపు రకం. ఎకరానికి దిగుబడి 130 క్వింటాళ్ల వరకు వస్తుంది. కళ్యాణ్‌పూర్ రెడ్ రౌండ్ : 130 నుంచి 150 రోజుల్లో కోతకు వస్తుంది. ఎకరానికి వంద నుంచి 120 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఎన్-53 : పాయలు మధ్యస్థ గుండ్రంగా, ముదురు ఎరుపు రంగులో ఉంటాయి. దిగుబడి ఎకరానికి 100-120 క్వింటాళ్లు. పంట కాలం 140 రోజులు. ఇది వానాకాలం పంటకు అనువైనది. అగ్రిఫౌండ్ లైట్ రెడ్ : పాయలు చిన్నవిగా, గట్టిగా గులాబీ రంగులో ఘాటుగా ఉంటాయి. నారు పోయకుండా విత్తనం నేరుగా విత్తుకోవచ్చు. భీమా రెడ్ : వానాకాలం, యాసంగి సాగుకు అనుకూలం. యాసంగిలో అయితే 110 - 120 రోజులు. భీమా శ్వేత : తెలుపు రకం. యాసంగి పంటకు అనుకూలం. 110- 120 రోజులు పంట వ్యవధి. హెక్టారుకు 30 టన్నుల దిగుబడి వస్తుంది.



తెలుసుకుందాం..

## ఉల్లిలో తెగులు నివారణ చర్యలు

తామర పురుగులు : ఇవి ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల తెల్లటి మచ్చలేర్పడుతాయి. ఆకులు, కాడలపై ఊదా రంగు మచ్చలు వస్తాయి. నివారణకు లీటర్ నీటికి డై మిథోయేట్ లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ.. మాంకోజెబ్ 3 గ్రాములు కలిపి 10 రోజుల్లో 3 సార్లు పిచికారి చేయాలి. పచ్చపురుగు : ఉల్లిలో ఆకు తినే పచ్చ పురుగు నివారణకు లీటర్ నీటికి కార్బరిల్ 3 గ్రాములు లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు : ఆకులపై ఊదా రంగు మచ్చలు ఏర్పడి ఆకులు ఎండిపోతాయి. వాతావరణంలో తేమ ఎక్కువైనప్పుడు తెగులు ఉధృతి ఎక్కువవుతుంది. దీని నివారణకు లీటర్ నీటికి మాంకోజెబ్ 3 గ్రాములు లేదా క్లోరోథలోనిల్ 2.5 గ్రాములు లేదా కార్బండిజమ్, మాంకోజెబ్ కలిపిన మందు 2 గ్రాముల చొప్పున కలిపి స్ప్రే చేయాలి. బొట్రైటిస్ : ఇవి పురుగుల వల్ల ఇది సోకుతుంది. దీని నివారణకు లీటర్ నీటికి హెక్సాకొనజోల్ 10 ఎం.ఎల్ చొప్పున కలిపి పిచికారి చేయాలి.

నేలమాట

## ఉల్లి నారు నాటే పద్ధతి, పెంపకం.. విత్తే విధానమిదే..

ఉల్లినారు నాటేందుకు ముందుగా రెండు, మూడు సార్లు దుక్కి దున్ని పొలాన్ని చదును చేయాలి. 30 సెంటీమీటర్ల ఎడంలో బోదెలు చేసి రెండు వైపులా నారు నాటుకోవాలి. నారుమడిలో విత్తనాన్ని పలుచగా వరుసలలో పోయాలి. నారుకుళ్లు తెగులు సోకకుండా పది రోజులకోసారి లీటర్ నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా మెటలాక్సిల్ లేదా మాంకోజెబ్ 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి. నారు పెరుగుదల దశలో రసం పీల్చే పురుగు ఆశించకుండా కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు నారుమడిలో చల్లి నీరు పెట్టాలి. నేలలు ఉల్లి సాగుకు నీరు నిల్వని సారవంతమైన మెరక నేలలు అనుకూలం. ఉప్పు, చౌడు, క్షారత్వం, నీరు నిల్వ ఉండే నేలలు పనికిరావు.



పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| ఉల్లిపాయలు | 23 | బంగాళాదుంప | 30 |
| టమోటా | 14 | క్యాబేజీ | 15 |
| పచ్చిమిరపకాయలు | 20 | అల్లం | 82 |
| బీట్‌రూట్ | 24 | వంకాయలు | 14 |
| క్యారెట్ | 25 | దోసకాయ | 30 |
| | | వెల్లుల్లి | 102 |

## అధిక దిగుబడికి విత్తన శుద్ధి, కలుపు నివారణ ముఖ్యం

ఎకరాకు 80 కిలోల వేప పిండి వేయడం వల్ల నులి పురుగులు, నేలలోని శిలీంధ్రాలు నాశనమవుతాయి. ఎకరం పొలంలో అక్కడక్కడ పసుపు రంగు పూసిన డబ్బాలు (జిగురు, గ్రీజు పూసిన) ఎకరాకు రెండు చొప్పున పెట్టాలి. తామర పురుగుల నివారణకు జెట్ నాజిల్ పంపుతో నీటిని చల్లాలి. కిలో విత్తనానికి 8 గ్రాముల ట్రైకోడెర్మావిరిడీ లేదా 3 గ్రాముల థైరమ్ కలిపి విత్తన శుద్ధి చేయాలి. రసం పీల్చే పురుగుల నివారణకు అధిక రెక్కల పురుగులను మొక్కకు రెండు చొప్పున వదలాలి. పెరుగుదల దశలో పురుగుల నివారణకు ఐదు శాతం వేపగింజల ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువుతో పాటు 60-80 కిలోల నత్రజని, 24-32 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి. నత్రజనిని రెండు దఫాలుగా వేయాలి. నాటినప్పుడు, నాటిన 30 రోజుల తర్వాత వేసుకోవాలి. నత్రజనితో పాటు పొటాషు రెండు దఫాలుగా వేసుకుంటే గడ్డ బాగా ఊరుతుంది.



చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆస్కార్ మా కోసం కాదు.. యావత్ భారతదేశం కోసం.. మొట్టమొదటిసారి అకాడమీ అవార్డుల్లో మాకు గుర్తింపు రావడంతోపాటు ప్రశంసలు దక్కాయి. ఈ క్రెడిట్ మాది కాదు.. కోట్లాది మంది ప్రజల భావోద్వేగం, సంస్కృతి కలగలిపితే దక్కిన సక్సెస్. ఆస్కార్ 2023లో మేం అవార్డు పొందితే.. అది ఇండియా విజయం' - రామ్ చరణ్





2

'కాంతార' చిత్రం గత ఏడాది సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 'కాంతార' 2లో రజనీకాంత్ నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి.



## టాలీవుడ్ ఎంట్రీకి జాన్వీ కపూర్ భారీ రెమ్యునరేషన్ డిమాండ్

కథాంశాల ఎంపికలో విస్తృతకు ప్రాధాన్యతనిచ్చే నాయికగా గుర్తింపు పొందింది జాన్వీకపూర్. తాజాగా ఈ భామ తెలుగులో అరంగేట్రం చేయబోతున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా ఖరారైందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా కోసం ఈ అమ్మడు ఐదు కోట్ల రెమ్యునరేషన్ అందుకోబోతుందని తెలిసింది. తెలుగులో ఈ భామకిది తొలి చిత్రమే అయినా హిందీలో ఉన్న పాపులారిటీ దృష్ట్యా భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని అంటున్నారు. ప్రస్తుతం అగ్ర కథానాయికలు సైతం సినిమాకు ఐదు కోట్ల వరకు పారితోషికాన్ని అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెలుగులో అరంగేట్ర చిత్రానికే జాన్వీకపూర్ ఐదు కోట్లు తీసుకోవడం విశేషమని చెబుతున్నారు. ఎన్టీఆర్- కొరటాల శివ చిత్రం మార్చిలో సెట్స్‌మీదకు వెళ్లనుంది.



## 1000 కోట్ల క్లబ్‌లో పఠాన్: బాక్సాఫీస్ వద్ద షారుఖ్ ప్రభంజనం

షారుఖ్‌ఖాన్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పఠాన్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా వెయ్యికోట్ల వసూళ్లను దాటి రికార్డు సృష్టించింది. విడుదలైన 29 రోజుల్లో 1005కోట్ల వసూళ్లను చిత్రబృందం పేర్కొంది. ఇందులో 384 కోట్లు ఓవర్సీస్ మార్కెట్ ద్వారా లభించాయని తెలిపింది. 139కోట్లతో అమెరికాలో అత్యధిక వసూళ్లను సాధించిన హిందీ చిత్రంగా 'పఠాన్' నిలిచింది. ఇక దేశీయంగా 511 కోట్లు హిందీ బెల్ట్ నుంచే వసూళ్లయినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. భారతీయ సినీ చరిత్రలో వెయ్యికోట్లు దాటిన ఐదో చిత్రంగా నిలిచింది. అంతకుముందు దంగల్, బాహుబలి-2, కేజీఎఫ్-2, ఆర్ఆర్ఆర్ చిత్రాలు వెయ్యికోట్లకు పైగా వసూళ్లతో రికార్డులు నమోదు చేశాయి.



భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## మూడవ టెస్టుకు కమ్మిన్స్ దూరం.. స్మిత్‌కు పగ్గాలు

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్.. ఇండోర్‌లో జరగనున్న మూడవ టెస్టుకు దూరంకానున్నారు. రెండో టెస్టు తర్వాత స్వదేశానికి వెళ్లిన కమ్మిన్స్.. తల్లి అనారోగ్యం కారణంగా మూడవ టెస్టుకు రాలేకపోతున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఆ టెస్టు మ్యాచ్‌కు స్టీవ్ స్మిత్ సారథ్య బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఇండియాతో జరిగే మూడవ టెస్టుకు అందుబాటులో ఉండడం లేదని. తల్లి ఆరోగ్యం సరిగా లేని కారణం వల్ల ఫ్యామిలీతోనే ఉండాలనుకుంటున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియాతో కమ్మిన్స్ తెలిపాడు. కమ్మిన్స్ స్థానంలో స్టార్క్ జట్టులో చేరే అవకాశాలు ఉన్నాయి.

**నేటి మ్యాచ్‌లు**

యూఏఈ x నమీబియా
(ఉ.11.00 గం. నుంచి)

# పిచ్‌పై తట్టుకున్న బ్యాట్.. కొంపముంచిన రన్ అవుట్

మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో ఇండియా మహిళల జట్టు ఐదు పరుగుల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే రసవత్తరంగా సాగిన ఆ మ్యాచ్‌లో ఓ దురదృష్టకర సంఘటన జరిగింది. భారత్‌ను విజయతీరాల వైపు తీసుకువెళ్తున్న హర్మన్‌ప్రీత్ అత్యంత కీలకమైన దశలో రనౌట్ అయ్యింది. జార్జియా వేసిన ఇన్నింగ్స్ 15వ ఓవర్‌లో రెండో పరుగుకు ప్రయత్నించిన కౌర్‌ను మూనీ సూపర్‌త్రోతో కీపర్ హీలీ రనౌట్ చేసింది. నిజానికి హర్మన్ ఆ బంతికి తొలి రన్ ఈజీగా తీసింది. అయితే రెండో రన్ తీస్తూ దాదాపు క్రీజ్ వద్దకు చేరుకున్నా. ఆ క్రీజ్‌కు ముందే హర్మన్ బ్యాట్ పిచ్‌పై తట్టుకున్నది. ఆ బ్యాట్‌ను క్రీజ్‌లోకి లాగేలోపే.. కీపర్ హీలీ రనౌట్ చేసేసింది. దీంతో హర్మన్ 52 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద నిష్క్రమించింది. ఆ ఆవేశంలో డగౌట్ వైపు వెళ్తూ.. హర్మన్ తన బ్యాట్‌ను విసిరేసింది. స్టాండ్స్‌లో ఉన్న ఇండియన్ ప్లేయర్లు కూడా హర్మన్ రనౌట్ కావడంతో షాక్‌లోకి వెళ్లిపోయారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. భారత బౌలర్లలో శిఖా పాండే రెండు, దీప్తి శర్మ, రాధ యాదవ్ చెరో వికెట్ పడగొట్టారు. టోర్నీ ఆసాంతం రాణించిన పేసర్ రేణుక సింగ్ కీలక పోరులో భారీగా పరుగులు సమర్పించుకోవడం భారత్‌ను కొంపముంచింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన హర్మన్‌ప్రీత్ బృందం 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 167 పరుగులకు పరిమితమైంది. కెప్టెన్ హర్మన్ (34 బంతుల్లో 52తో 6 ఫోర్లు, ఒక సిక్సర్) హాఫ్ సెంచరీతో పోరాడగా.. రోడ్రిగ్స్ (24 బంతుల్లో 43తో 6 ఫోర్లు) క్రీజులో ఉన్నంతసేపు ఉంగరాయాలు విరిగొట్టింది. చివర్లో దీప్తి శర్మ (20 నాటౌట్‌తో 2 ఫోర్లు) పోరాటం కొనసాగించినా.. భారత జట్టుకు పరాజయం తప్పలేదు.



చైతన్యరథం

# లగ్నం పెట్టుకు రండి ... తేల్చుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

[illegible]



# హామీ ఇచ్చాడంటే... నెరవేరుస్తాడంతే

(మొదటిపేజీ తరువాయి)

[illegible]

# టిడిపిని ఓడించే శక్తి ఎవరికీ లేదు

(మొదటిపేజీ తరువాయి)

[illegible]